గణతంత్ర వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

- అదనపు రెవెన్యూ కలెక్టర్ ఖీమ్యానాయక్

ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఖీమ్యానాయక్

కలెక్టరేట్, జనవరి 25 : గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేశామని అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ పేర్కొన్నారు. ఆదివారం 26న పోలీస్‌పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, గణతంత్ర వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. డయాస్, ప్రొటోకాల్ ప్రకారం.. సీటింగ్ ఏర్పాట్లు, సౌండ్ సిస్టం, స్వాతంత్ర సమరయోధులకు అధికారులకు, సిబ్బందికి, ప్రజలకు అవసరమైన మేలు కుర్చీలు, తాగునీటి సరఫరా వంటి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేశామన్నారు. జనవరి 26న ఉదయం 9 గంటలకు కలెక్టర్ గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని, అనంతరం ప్రజా ప్రభుత్వంలో ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసం చేస్తున్న పనులను వివరిస్తూ కలెక్టర్ సందేశాన్ని అందిస్తారని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం విధులలో ఉత్తమ ప్రతిభ చూపి సిబ్బందికి ప్రశంసా పత్రాలు పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఇన్‌చార్జి ఆర్డీవో రాధాబాయి, మున్సిపల్ కమిషనర్ లావణ్య, డీపీఆర్వో వంగరి శ్రీధర్, తహసీల్దార్ ఉమారాణి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నర్సింగరావుకు మాతృ వియోగం

సిరిసిల్ల టౌన్, జనవరి 25 : బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చీటి నర్సింగరావు తల్లి సకలమ్మ (82) శుక్రవారం ఆనారోగ్యంతో మృతి చెందింది. కాగా, విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు చిందం చక్రపాణితో పాటు పలువురు నాయకులు హైదరాబాద్ తరలివెళ్లారు. సకలమ్మ మృతదేహం వద్ద నివాళులర్పించి, అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

సీహెచ్‌సీ పరిశీలించిన కేంద్ర వైద్య బృందం

గంభీరావుపేట, జనవరి 25 : మండలకేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను శనివారం పాపులేషన్ రిసెర్చ్ కేంద్ర వైద్య బృందం సందర్శించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, ఓపీ, ఐపీ తదితర రికార్డులను కేంద్ర బృందం పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారని, దవాఖాన సూపరింటెండ్ సృజన్ తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327012-All
VEHICLE FOR SALE
★Maruthi Ertiga smart Hybrid car ZDI+BS IV 2019-model Vehicle No: TS07GP2242, Contact: INDUSIND Bank. Cell: 8790545692.
NTK-0000
PLOT FOR SALE
★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

సత్ప్రవర్తనతో జీవితాలను సరిదిద్దుకోవాలి

- రౌడీ షీటర్లపై నిరంతరం నిఘా
- ఎస్పీ అఖిల్ మహాజన్

రౌడీ షీటర్లతో మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్ మహాజన్

వేములవాడ, జనవరి 25 : పాత నేరస్తులు సత్ప్రవర్తనతో జీవితాలను సరిదిద్దుకోవాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. శనివారం వేములవాడ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో వేములవాడ సబ్ డివిజన్ పరిధి పోలీస్‌స్టేషన్ల పరిధిలోని వివిధ రకాల నేరాల్లో నిందితులుగా ఉండి రౌడీషీట్లు, హిస్టరీ షీట్లు, అనుమానితులుగా ఉన్న వారికి కౌన్సెలింగ్ నిర్వహించగా, ఆయన హాజరై మాట్లాడారు. వివిధ పోలీస్‌స్టేషన్లలో నేరాలలో నిందితులుగా ఉండి షీట్లు తెరువబడిన నేరచరితులు విధిగా పోలీసు వారు తెలిపిన సమయాల్లో పోలీస్ స్టేషన్ హాజరుకావాలని లేకుంటే వారిని బైండోవర్ చేయనున్నట్లు తెలిపారు. రౌడీ, హిస్టరీ షీట్స్ ఉన్నవారిపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నేరాలకు దూరంగా ఉండి, సత్ప్రవర్తనతో మెదులుతున్న వారిని గుర్తించి వారిపై ఉన్న షీట్స్‌ను తొలగిస్తామని చెప్పారు. రౌడీ, హిస్టరీ అనుమానాస్పద, అల్లర్లలో ప్రమేయం ఉన్నవారిని ప్రతి నెలా పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు. అ సాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని, శాంతియుత వాతావరణానికి భంగం కలిగిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐలు (శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఎస్ఐలు రమేశ్, మారుతి, పృథ్వీందర్ గౌడ్, అంజయ్య, అశోక్, ప్రశాంత్ రెడ్డి ఉన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి : ఎస్పీ

రాజన్న సిరిసిల్ల, జనవరి 25 (నమస్తే తెలంగాణ) : ప్రజాస్వామ్య వ్యవస్థలో వజ్రాయుధమైన ఓటు హక్కును అర్హులందరూ వినియోగించుకోవాలని ఎస్పీ అఖిల్ మహాజన్ పిలుపునిచ్చారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో కలిసి సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందిని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశంలో 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవడం బాధ్యతని గుర్తుజేశారు. ఓటు విలువపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ మురళీకృష్ణ, సీఐలు మధూకర్, రమేశ్, ఎస్ఐలు పాల్గొన్నారు.

ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తే చర్యలు

ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీషీటర్లు, వివిధ నేరాల్లో నింధితులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, సీఐలు కృష్ణ, మొగిలీ, శ్రీనివాస్, రామ్మోహన్, శ్రీకాంత్, రమాకాంత్, గణేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభించిన ప్రభుత్వ విప్

వేములవాడ రూరల్, జనవరి 24 : సహకార సంఘాలకు అండగా ప్రభుత్వం ఉందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. శనివారం మండలంలోని వట్టెంలలో వేములవాడ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో నాబార్డు సహకారంతో నిర్మించిన గోదాంను వేములవాడ సహకార సంఘం చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ, సహకార సంఘాలు రైతులకు చేదోడు వాదోడుగా ఉంటూ సేవలందిస్తున్నారని గుర్తుచేశారు. అనంతరం వట్టెంలలో గోదాంను ప్రారంభించారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లిలో వైకుంఠధామం, కూడలి సుందరీకరణ పనులకు ఆయన మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, కౌన్సిలర్లు సంఘ హన్మావ్వ, విజయతో కలిసి భూమిపూజ చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ రాకేశ్, మున్సిపల్ కమిషనర్ అన్వేశ్, సహకార సంఘం వైస్ చైర్మన్ తూం కాంతరావు, డైరెక్టర్ రాజయ్య, సరేందర్ రెడ్డి, సంజీవరెడ్డి, సీఈవో లక్ష్మణ్ పాల్గొన్నారు.

గ్రూప్-2లో సత్తా చాటిన కొండాపూర్ యువకుడు

ముస్తాబాద్, జనవరి 25 : కొండాపూర్‌కు చెందిన మహ్మద్ రఫీ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గ్రూప్-2లో సత్తా చాటి ఆర్‌అండ్‌బీలో అసిస్టెంట్ ఇంజినీర్‌గా ఎంపికైనట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించిన రఫీని శనివారం గ్రామంలో గ్రామస్తులు, మిత్రులు శాలువా కప్పి అభినందించారు. గంత రాజు, ఏఎం సీ డైరెక్టర్ క్యారం రాజు, మాజీ సర్పంచ్ యారటి లక్ష్మి, నాయకులు కరుణాకర్, బొందుగుల దేవిరెడ్డి, మహేశ్, రాంరెడ్డి, నరేశ్ ఉన్నారు.

యువ చైతన్యం దీపం ఫౌండేషన్‌లో చేరిక

కోనరావుపేట, జనవరి 25 : మండలంలోని నాగారం గ్రామంలో మండల ఇన్‌చార్జి కొమ్ము ప్రశాంత్ అధ్వర్యంలో యువ చైతన్యం దీపం ఫౌండేషన్‌లో 50 మంది సభ్యత్వ నమోదును స్వీకరించారు. అలాగే గ్రామ శాఖ అధ్యక్షుడిగా బొడ్డు శంకర్‌ను ఎన్నుకున్నారు. ఫౌండేషన్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. మాజీ ఉప సర్పంచ్ నాగరాజు, భూమ య్య, భాస్కర్, శివ, చంద్రయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రేత అరెస్టు

గంభీరావుపేట, జనవరి 25 : మండలంలో ఓ వ్యక్తి గంజాయి విక్రయిస్తున్నాడన్న సమాచారం మేరకు.. నాగంపేట కమాన్ వద్ద గుర్తించి, అతడి నుంచి 110 గ్రాములు గంజాయి స్వాధీనం చేసుకొని, అరెస్టు చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్ శనివారం తెలిపారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం ముప్పిడిపల్లి గ్రామానికి చెందిన కట్లపల్లి శ్రీనివాస్ గత నెల రోజుల క్రితం మహారాష్ట్ర నుంచి గంజాయి కొనుక్కొని వచ్చి ఈ ప్రాంతంలో కొంత విక్రయిస్తున్నాడని, అతడి వద్ద మిగిలి ఉన్న 110 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించామని ఎస్ఐ తెలిపారు.

బొప్పాపూర్ సబ్‌సెంటర్ సందర్శన

ఎల్లారెడ్డిపేట, జనవరి 25 : బొప్పాపూర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్‌ను నేషనల్ హెల్త్ మిషన్ పాపులేషన్ సెంటర్ సభ్యులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్ఎచ్ఎం కింద అ మలవుతున్న కార్యక్రమాలపై ఆరా తీసి అందుకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఇక్కడ పీఆర్‌సీ వైద్యులు ప్రాన్సిస్ జేవియర్, డాక్టర్ ధాంగ్, వైద్యాధికారి సరియా అంజుమ్, డీపీవో రాజేందర్, డీడీఎం కార్తీక్, పీఎచ్ఎన్ రజని, హెల్త్ సూపర్‌వైజర్ పద్మ, పద్మజ, ఇందిర, సిబ్బంది ఉన్నారు.

ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

కలెక్టరేట్ : కలెక్టరేట్ ఉద్యోగులు, అధికారులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

కలెక్టరేట్, జనవరి 25 : ఓటు హక్కు వినియోగించుకోవడం అందరి బాధ్యతని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. 'నథింగ్ లైక్ ఓటింగ్.. ఐ ఓట్ ఫర్ ష్యూర్' అనే థీమ్‌తో 15వ జాతీయ ఓటర్ దినోత్సవం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం.. ఓటర్ నమోదు పెంపు, ఎథికల్ ఓటింగ్‌పై అవగాహన కల్పించేందుకు ఏటా జనవరి 25న జాతీయ ఓటర్ దినోత్సవం వేడుకలు నిర్వహిస్తామని, ఈ ఏడాది నథింగ్ లైక్ ఓటింగ్, ఐ ఓట్ ఫర్ ష్యూర్ అనే థీమ్‌తో వేడుకలు జరుగుతున్నాయని వివరించారు.

విద్యార్థులకు బహుమతులు..

జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా పలు విద్యా సంస్థల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు కలెక్టర్, అదనపు కలెక్టర్ పంపిణీ చేశారు. వ్యాస రచన పోటీల్లో ఈ చైతన్య, కే నికిత, జీ హరిక, సీహెచ్ రోహిత్, సాయి కృష్ణ, కే రాంచరణ్, ఈ ప్రేమ్ కుమార్ విజేతలుగా నిలువగా, బహుమతులు అందజేసి అభినందించారు.

సీనియర్ ఓటర్లకు సన్మానం..

ఎక్కువ సార్లు ఓటు హక్కు వినియోగించుకున్న ఎలగందుల బుచ్చయ్య, రదేంశ్ భారతి, అలాగే ట్రాన్స్ జెండర్ కౌసల్యను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ శాలువాతో సన్మానించారు. జడ్పీ సీఈవో వినోద్, ఎస్డీసీ, సిరిసిల్ల ఇన్చార్జి ఆర్డీవో రాధాభాయ్ ఆయా శాఖల ఉన్నతాధికారులు, ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

వేములవాడ, జనవరి 25 (బోయినపల్లి): బోయినపల్లి మండలకేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఓటు హక్కుపై తహసీల్దార్ నారాయణ రెడ్డి అవగాహన కల్పించారు. అనంతరం ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. సూపరిండెంట్ రవీందర్, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భూమయ్య జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఉన్నారు.

బాలుర పాఠశాలలో మాక్ పోలింగ్

గంభీరావుపేట, జనవరి 25: మండల కేంద్రంలోని కేజీ టు పీజీ సముదాయం బాలుర పాఠశాలలో శనివారం విద్యార్థులతో మాక్ పోలింగ్ నిర్వహించారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో 250 మంది విద్యార్థులతో మాక్ పోలింగ్‌ను కళ్లకు కట్టినట్లుగా నిర్వహించారు. రెండు బూతులు ఏర్పాటు చేసి, సింబల్స్, విద్యార్థుల లిస్ట్, వేరిఫికేషన్‌కు గుర్తింపు కార్డులు తదితర వాటిని ఏర్పాటు చేసుకుని మాక్ పోలింగ్ చేపట్టారు. ఎస్ఐ శ్రీకాంత్, డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి పోలింగ్ సరళిని పరిశీలించి, పలు అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట, జనవరి 25: తహసీల్దారు కార్యాలయం ఆవరణలో ఎంఆర్‌వో రాంచందర్, ఎంపీడీవో సత్తయ్య ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. రెవెన్యూ, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేశారు. ఆర్ఐ శ్రావణ్, సంతోశ్ ఉన్నారు.

ఇల్లంతకుంట, జనవరి 25 : మండల కేంద్రంలోని శ్రీవాణి ఇంగ్లిష్ మీడియం పాఠశాల విద్యార్థులు మండలకేంద్రంలో ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, జాతీయ ఓటరు దినోత్సవంపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం కోసం గ్రామంలో పుర వీధుల గుం డా విద్యార్థులతో ర్యాలీ తీశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, ఉపాధ్యాయులు శిల్ప, బాబు, రచన, శ్రీకాంత్, సుష్మ ఉన్నారు.

ముస్తాబాద్, జనవరి 25: మండలకేంద్రంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని తహసీల్దార్ సురేశ్ ఆధ్వర్యంలో ర్యాలీ తీసి, ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మానవహారం నిర్వహించి, ఓటు హక్కుపై యువతీయువకులకు అవగాహన కల్పించారు. ఎంపీడీవో బీరయ్య, ఎంఈవో రాజిరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ భూపేశ్‌రెడ్డి, అధికారులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

వేములవాడ రూరల్, జనవరి 25: తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ మహేశ్, డిప్యూటీ తహసీల్దార్ రజిత, ఆర్ఐ సతీష్ పాల్గొన్నారు.

రుద్రంగి, జనవరి 25 : జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఏఎస్ఐ కన్నిరాం ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది శనివారం విద్యార్థులకు ఓటు హక్కును వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ త మ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్ర తి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని విద్యార్థులు, గ్రామస్తులతో వారు ప్రతిజ్ఞ చేయించారు.

వీర్నపల్లి, జనవరి 25 : మండలంలోని అన్ని గ్రామాల్లో జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గర్జనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఓటర్ ప్రతిజ్ఞ చేశారు. అభివృద్ధి కమిటీ చైర్మన్ రాకేశ్‌గౌడ్ మాట్లాడుతూ, ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. ఓటు హక్కు పొందిన గ్రామ యువకులకు గుర్తింపు కార్డులను బీఎల్‌వో సుశీల అందజేశారు.

కోనరావుపేట, జనవరి 25 : మండలంలోని మరిమడ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు. హెచ్ఎం శ్రీనివాస్, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు రవి, ఉపాధ్యాయులు భాస్కర్, మంజుల పాల్గొన్నారు.

హరితవనంపై గొడ్డలి పెట్టు!

- పురపాలక సంఘం పరిధిలో వృక్షాల తొలగింపు
- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరు

వేములవాడ, జనవరి 25: పట్టణాల్లో పచ్చదనాన్ని పెంచాలని హరితవనం కార్యక్రమాన్ని నిర్వహించి మొక్కలు నాటితే ప్రస్తుతం వృక్షాలుగా ప్రజలకు నీడనిస్తున్నాయి. అయితే వేములవాడ పురపాలక సంఘం పరిధిలోని బైపాస్ రహదారులు, కోర్టు రహదారితో పాటు పట్టణానికి చేరుకునే ప్రధాన రహదారిలో వేలాదిగా మొక్కలు నాటారు. ప్రస్తుతం అభివృద్ధి వృక్షాలుగా మారి పచ్చదనంతో ప్రకృతి శోభను నింపుతోంది. వేములవాడ పురపాలక సంఘం కార్యాలయం వేలాది రూపాయలను వెచ్చించి మొక్కలను నాటితే ఇష్టానుసారంగా నరికి వేస్తున్నారు. రహదా రుల్లోని భూములు, ఓపెన్ ప్లాట్స్ ఉన్న యజమానులు వాటిని తొలగిస్తున్నారు. ఏలాంటి అనుమతి లేకుండానే పెరిగిన చెట్లను తొలగిస్తుండ డంతో ప్రకృతి ప్రేమికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సెస్ అధికారుల తీరు కూడా ఇదే..

వేములవాడ పట్టణంలోని పురపాలక సంఘం పరిధిలో పెరిగిన చెట్లను సెస్ అధికారులు తొలగిస్తున్నారు. విద్యుత్ లైన్లకు ఇబ్బంది కలగ కూడదని తొలగిస్తున్నట్లుగా అధికారులు తెలుపుతున్నారు. నిధులు వెచ్చించి మరీ చెట్లను పెడితే, తమకు అడ్డు వస్తున్నాయని సెస్ అధికారులు తొలగించడం విడ్డూరంగా ఉంది. పురపాలక సంఘం, సెస్ అధికారుల మధ్య సమన్వయ లోపంతో పెరిగిన మొక్కలను తొలగిస్తున్నారని పట్టణవాసులు వాపోతున్నారు.

రోడ్డుకు ఇరువైపులా ఉన్న హరితహారం చెట్లను నరికి వేసిన గుర్తుతెలియని వ్యక్తులు

చెట్లను నరికి వేస్తే చర్యలు తీసుకుంటాం..

వేములవాడ పురపాలక సంఘం పరిధిలో నాటిన మొక్కలను తొలగిస్తే చర్యలు తప్పవు. కొన్నేళ్లుగా నాటిన మొక్కలు వృక్షాలుగా మారాయి. భూయజమానులు ఎలాంటి సమాచారం లేకుండా తొలగిస్తున్నట్లు సమాచారం ఉంది. తొలగిస్తున్న చెట్లపై పూర్తి సమాచారం సేకరించి తగిన జరిమానా వేసి, చర్య లు తీసుకుంటాం.

- అన్వేశ్, మున్సిపల్ కమిషనర్, వేములవాడ

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ

ప్రజలందరి సహకారం మరువలేనిది

మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ

సిరిసిల్ల టౌన్, జనవరి 25 : సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఐదేండ్ల కాలంలో ప్రజలు అందించిన సహకారం మరువలేనిదని మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ అన్నారు. ఈ మేరకు శనివారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన పాలకవర్గం సాధారణ సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని 8 అంశాలతో ఏర్పాటు చేసిన అ జెండాను పాలకవర్గ సభ్యులతో చర్చించి ఆమోదించుకోవడం జరిగిందన్నారు. ఐదేండ్ల పాటు సిరిసిల్ల పట్టణ అభివృద్ధితో తమ వెన్నంటి నిలిచిన మాజీ మంత్రి కేటీఆర్, మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, అధికారులు, ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ డీ లావణ్య, వైస్ చైర్మన్ శ్రీనివాస్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లాస్థాయి పోటీలు ప్రారంభం

పోటీలను ప్రారంభించి క్రీడాకారులతో నాయకులు

వేములవాడ, జనవరి 25 (బోయినపల్లి) : మండలంలోని కొదురుపాక స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను శనివారం ప్రారంభించారు. రెండు రోజుల పాటు నిర్వహించే క్రీడలకు మొత్తం ఉమ్మడి జిల్లా స్థాయి నుంచి 40 జట్లు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాలీబాల్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు కూస రవీందర్, బోయినపల్లి సింగిల్ విండో చైర్మన్ జోగినపల్లి వెంకట రామారావు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు బోలుమాల శంకర్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు రాజేశ్, ఎంపీడీవో జయశీల, పీఈటీ శ్రీనివాస్ రెడ్డి, కొదురుపాక హెచ్ఎం ఉషారాణి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వెన్నెల రమణారెడ్డి, ముంజ సతీష్ గౌడ్, నాగుల వంశీ, క్రీడాకారులు ఉన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేత

వేములవాడ రూరల్, జనవరి 25 : మున్సిపల్ పరిధిలోని నాంపెల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు క్రీడాదుస్తులు, ఇతర సామగ్రిని ఎంఈవో బన్నాజీ అందజేశారు. గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐలు పులిజాల శ్రావణ్‌కుమార్ యాటై వేలు విలువైన క్రీడాదుస్తువులు, పెంటరెడ్డి ప్రశాంత్ రెడ్డి రూ. 30వేలు విలువ గల షూస్, ఈగ అరుణ, భావన, వేముల వినీల్, అనూష, మీనాక్షి, శ్రీకాంత్ వాటర్‌బాటిల్స్ విరాళం అందజేయగా, ఎంఈవో బన్నాజీ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నీలం కల్యాణ శేఖర్, జడల లక్ష్మీశ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు వత్సల, ఏఏపీసీ చైర్మణ్ సంగెపు లత, ఉపాధ్యాయులు ఉమాదేవి, జ్యోతి, రజిత, వినయ్‌కుమార్, కమలాకర్, శైలజ, ప్రసన్న, సీఆర్‌పీలు శ్రీనివాస్ పాల్గొన్నారు.

కోనరావుపేటలో..

దుస్తులను అందజేస్తున్న ఎంఈవో మురళీనాయక్

కోనరావుపేట, జనవరి 25 : మండల కేంద్రంలోని పీఎం శ్రీ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశంను నిర్వహించగా, ఎంఈవో మురళీనాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దుస్తులు, టై, బెల్ట్ ఐడీకార్డులు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు రాజేశం, మధన్‌లాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దుప్పట్లు, షట్టర్లు..

కోనరావుపేట, జనవరి 25 : మండలంలోని ధర్మారం సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో 68 మంది విద్యార్థులకు దుప్పట్లు, షట్టర్లను సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారి విజయలక్ష్మి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చలికాలం నేపథ్యంలో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. అనంతరం హాస్టల్‌లోని విద్యార్థుల వసతులపై ఆరా తీశారు. హాస్టల్ నిర్వహకుడు శ్రీనివాస్ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ఎల్లారెడ్డిపేట, జనవరి 25: గొల్లపల్లి శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు గాయాల పాలైన ఘటన శనివారం జరిగింది. స్థానికులు అందించిన వివరాల ప్రకారం.. గొల్లపల్లికి చెందిన దాసరి శ్రీకాంత్ తన బైక్‌పై అదే గ్రామానికి చెదిన పిట్ల మధును వెనుకాల కూర్చోబెట్టుకుని తిమ్మాపూర్ నుంచి గొల్లపల్లికి వస్తున్నాడు. ఈ క్రమంలో వాసవీమాత ఆలయం వద్ద బైక్ అదుపు తప్పి డివైడర్‌కు ఢీకొట్టడంతో శ్రీకాంత్ తీవ్రగాయాల పాలు కాగా, మధుకు స్వల్ప గాయాలతో బయటపడ్డట్లు తెలిపారు. ఇ